# బాగా చేశారు..

## నీరా'జనం'పై వెల్లివిరిసిన సంతోషం
## జిల్లా నాయకులకు బాబు అభినందనలు

న్యూస్‌టుడే, విజయవాడ

**బె**జవాడలో కదం తొక్కిన రైతుల గర్జనతో చంద్రబాబు ముఖంలో సంతోషం వెల్లివెరిసింది. ఇంతటి విజయానికి కారణమైన నాయకులందరికి అభినందనలు తెలిపారు. సమష్టిగా పనిచేసారంటూ నేతలకు కితాబునిచ్చారు. శనివారం సమావేశం ముగిసిన అనంతరం జిల్లా అధ్యక్షుడు అంబటి బ్రాహ్మణయ్య, గద్దెరామ్మోహన్‌లు విమనాశ్రయం వరకు వెళ్లి చంద్రబాబుకు వీడ్కోలు పలికారు. కార్యక్రమం ఆద్యంతం విజయవంతమయ్యేందుకు కృషి చేశారంటూ చంద్రబాబు సంతోషం వ్యక్తంచేశారు. ప్రధానంగా ర్యాలీ జరిగిన రహదారి పొడవుకి బ్రహ్మరథం పట్టడంతో సంతోషం వ్యక్తంచేశారు. ఇదే విషయాన్ని చంద్రబాబు తన ప్రసంగంలో ఆడపడుచులు బయటకు వచ్చి మనస్ఫూర్తిగా ఆశీర్వదించారంటూ ప్రస్తావించారు. ర్యాలీ కొనసాగిన ప్రాంతం కంకిపాడు నియోజకవర్గ పరిధిలోకి రావడంతో ఇన్ఛార్జిగా ఉన్న అర్బన్ అధ్యక్షుడు గద్దె రామ్మోహన్ కార్యక్రమానికి కేంద్ర బిందువుగా నిలిచారు.

### చంద్రబాబు రాత్రి బస రద్దు

షెడ్యూల్ ప్రకారం సభకు హాజరైన జాతయస్థాయి నాయకులను విమనాశ్రయంలో సాగనంపి రాత్రికి విజయవాడలోనే చంద్రబాబునాయుడు బస చేసేలా కార్యక్రమం రూపొందించారు. అయితే సమావేశం అనంతరం ఢిల్లీ నుంచి నాయకులు వచ్చిన ప్రత్యేక విమానంలో ఆయన బయలుదేరి వెళ్లారు. ఆదివారం ఢిల్లీ పర్యటన ఉన్నందున రద్దు చేసుకున్నట్లు చెబుతున్నారు. అటునుంచి ఉత్తరప్రదేశ్ బాంబు పేలుళ్ల నేపధ్యంలో బాధితులను పరామర్శించేందుకు వెళుతున్నారు.